క్లుప్తంగా

దీక్షను జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ప్రతినిధులు

భువనగిరిటౌన్ : దివ్యాంగులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 12, 13 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే 48 గంటల దీక్షను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వరూపంగా ప్రకాష్, వనం ఉపేందర్ కోరారు. దీక్ష కరపత్రాలను సోమవారం భువనగిరి వినాయక చౌరస్తా వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, కోశాధికారి కొత్త లలిత, భువనగిరి మండల అధ్యక్షుడు కేతావత్ మురళి నాయక్, పాండల శ్రీహరి, యాదగిరి, శ్రీశైలం ఉన్నారు.

ముగిసిన భద్రతా వారోత్సవాలు



జ్యోతి వెలిగిస్తున్న రాజగోపాల్‌రావు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో గల దివీస్ పరిశ్రమలో సోమవారం రాత్రి నిర్వహించిన జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. పరిశ్రమల శాఖ డైరెక్టర్ రాజగోపాల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ఇన్‌స్పెక్టర్ ఎస్.జంగయ్య, దివీస్ వైస్ ప్రెసిడెంట్‌లు హేమంత్‌కుమార్, ఎస్.శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్లు పెండ్యాల సుధాకర్‌రావు, జి.బాలకిషోర్, భద్రతాధికారి సాంబశివరావు, ఉమామహేష్, రంగారావు, ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు



మాట్లాడుతున్న జనగాం పాండు

భువనగిరి: రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే గెలుపు అని ఆ పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. సోమవారం భువనగిరిలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ సభకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, నాయకులు లక్ష్మీనారాయణ,పార్టీ మండల కార్యదర్శి ప్రకాష్, నాయకులు అబ్బగాని వెంకట్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, నాగేందర్, శెట్టి శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సయ్యకు మహతీ కవి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న లక్ష్మీనర్సయ్య

మోత్కూరు: మోత్కూరు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోచం లక్ష్మీనర్సయ్యకు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కరీంనగర్‌కు చెందిన సాహితీ సంగమం ఆధ్వర్యంలో మహతి సాహితీ కవి పురస్కారాన్ని అందజేసింది. తెలుగు భాషాభివృద్ధికి తాను చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారం అందజేసినట్టు లక్ష్మీనర్సయ్య తెలిపారు. పొట్లూరి హరికృష్ణ, సంఘం అధ్యక్షుడు అడిగొప్పుల సదయ్య, ప్రముఖ కవి సాధనాల వెంకటస్వామి చేతుల మీదుగా అందుకున్నానని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

అడ్డగూడూరు: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన అడ్డగూడూరు మండల గట్టుసింగారంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మద్ది ధనుంజయ్‌కి చెందిన పాడి గేదె రోజువారి మాదిరిగా సోమవారం కూడా మేతకు వెళ్లింది. ఈ క్రమంలో గ్రామం పక్కనే ఉన్న మూసీ వాగులో గేదె నీరు తాగడాని వెళ్లగా వాగులో ఉన్న విద్యుత్ మోటారు వైర్ తగిలి షాక్‌కు గురై గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో తాను రూ.70 వేలు నష్టపోయామని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ధనుంజయ్ కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

రామన్నపేట: మహిళలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని రామన్నపేట మాజీసర్పంచ్ గోదాసు శిరీష, ఐసీడీఎస్ ఏసీడీపీఓ సమీర అన్నారు. సోమవారం రామన్నపేటలో గర్భిణులకు మాజీసర్పంచ్ శిరీష ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎం మంజుల టీచర్లు పాల్గొన్నారు.



రామన్నపేట : సామూహిక సీమంతాలు చేస్తున్న మాజీ సర్పంచ్ శిరీష

ధాన్యం అమ్మకానికి అవస్థలు!

- ప్రభుత్వ కేంద్రాల్లో ఆలస్యంగా కొనుగోళ్లు
- తేమ శాతం, తాలు పేరుతో కొర్రీలు
- రోజుల తరబడి రైతుల నిరీక్షణ
- కేంద్రాల్లో వసతులూ కరువే..



అడ్డగూడూరు కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం రాశులు

అడ్డగూడూరు: రైతులు ఆరుకాలం కష్టించి పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు అవస్థలు పడుతున్నారు. మద్దతు ధర దక్కుతుందనే ఆశతో రైతులు తాము పండించిన పంటను గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే రోజులు గడుస్తున్నా కాంటాలు కాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మండలంలో 12 కేంద్రాలు..

అడ్డగూడూరు మండలంలో ఐదు ఐకేపీ, ఏడు పీఏసీఎస్‌తో కలిపి మొత్తం 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలు 15 రోజుల క్రితం ప్రారంభమైనా కొనుగోళ్ల మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. తేమ శాతం రాలేదని తాలు ఉన్నదని కేంద్రాల నిర్వాహకులు, అధికారులు కొర్రీలు పెడుతూ సకాలంలో కాంటాలు వేడడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కనీస వసతులు కరువు

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన వసతులు కరువయ్యాయి. చాలాచోట్ల రైతులకు నీడ కోసం టెంట్లు కూడా వేయలేదు. కొన్ని కేంద్రాల్లో టెంట్, గుడిసెలు వేసినా వాటిలో మంచినీటి డ్రమ్ములు పెట్టకున్నా నిర్వాహకులకు రికార్డుల్లో రాసుకుంటున్నారని, దీనికితోడు టార్పాలిన్లు అందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అద్దెకు తీసుకొస్తున్నామని రైతులు అంటున్నారు. ఒక్కో టార్పాలిన్‌కు రూ.25 నుండి 30 చొప్పున వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందిమంది రైతులు కొనుగోలు ఆలస్యం అవుతున్నాయని కొనుగోలు చేసిన ధాన్యం మిల్లుకు తరలించగా అక్కడ మిల్లర్లు తాలు పేరుతో క్వింటాకు 1 కేజీనుంచి 2 కేజీలు తరుగు తీస్తున్నారని రైతులు చెబుతున్నారు. దీంతో చేసేదీమీ లేక కొందరు రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

15రోజులవుతున్నా ధాన్యం కొనలే..



ఆరెకరాల పొలం కోసి 15 రోజుల క్రితం ధాన్యాన్ని అడ్డగూడూరు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాను. ఇప్పటి వరకు కొనుగోలు చేయలేదు. కొనుగోళ్ల ఆలస్యంగా జరుగుతున్నాయి. అకాల వర్షాలతో భయంగా ఉంది. ధాన్యం కాంటాలు వేగంగా జరిగేలా చూడాలి.

– చుక్క యాదగిరి, రైతు, అడ్డగూడూరు



'పచ్చని' రోడ్డు

పోచంపల్లి–కొత్తగూడెం రహదారికి ఇరువైపులా ఉన్న చిల్కంచ చెట్లు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ప్రస్తుతం మండే వేసవిలోనూ పసుపు, ఎరుపు రంగు పూలు పూస్తూ వాహనదారులు, బాటసారులను కనువిందు చేస్తున్నాయి.

– భూదాన్‌పోచంపల్లి

సోనియాగాంధీ చొరవతోనే ప్రత్యేక రాష్ట్రం



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట: సోనియాగాంధీ ప్రత్యేక చొరవ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట మండలం పల్లివాడలో మూసీపై హెచ్‌రెగ్యులేటరీ సందర్శనకు వచ్చిన వీరు మండలకేంద్రంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని విమర్శించే అర్హత కేసీఆర్‌కు లేదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎండీ జమీరొద్దీన్, పున్న రమేష్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండీ రెహాన్, నాజర్, ఎండీ అక్రం, మీర్జా బషీర్‌బేగ్, కోట సుధాకర్, మల్లం మల్లేశం, గురుకు శివ, బొడ్డు శంకరయ్య, మీర్జా ఇనాయతుల్లాబేగ్ పాల్గొన్నారు.

చేనేత సదస్సుకు తరలిరావాలి

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లిలో మే మొదటి వారంలో నిర్వహించనున్న చేనేత ఇక్కత్ అవగాహన సదస్సుకు చేనేత కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు తడక వెంకటేశం అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సును రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేష్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి చట్టం.. రైతులకు వరం

- కలెక్టర్ హనుమంతరావు



మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు, చిత్రంలో ఆర్డీఓ తదితరులు

మోటకొండూర్: భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం రైతులకు వరంలాంటిదని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి మనిషికి ఆధార్‌లాగే భూధార్ కార్డు ఇస్తామన్నారు. భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోగా తహసీల్దార్ కార్యాలయాల్లో పరిష్కరస్తారన్నారు. పైస్థాయి అధికారులకు అప్పీలు కూడా అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వమే ఉచితంగా కోర్టు లాయర్‌ను కేటాయించి సమస్యను పరిష్కరిస్తుందన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ నాగదివ్య, ఆలేరు మార్కెట్ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మాదార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి, గంధమల్ల జహంగీర్, గంగపురం మల్లేష్, తండా రంగయ్య, కొంతం మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ ఇందిర, ఏఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.3.10 లక్షల సాయం



మృతుడి కుటుంబ సభ్యులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న రేవనపల్లి గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లికి చెందిన కొండ ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో సోమవారం ఎస్ఎస్ వాట్సప్‌గ్రూప్‌తో పాటు గ్రామానికి చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు కలిసి సేకరించిన 3.10 లక్షల రూపాయలను స్థానిక పోచంపల్లి అర్బన్‌బ్యాంకులో మృతుడి పిల్లల మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ అలీషరీఫ్, రావుల అనిల్, కుంటోళ్ల మహేశ్‌కుమార్, రేగొండ రమేశ్, ఏనుగు బాల్‌రెడ్డి, చెరుకు గణేశ్, ఏనుగు జగన్‌రెడ్డి, సుంకరి రమేశ్, రావుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మే డే వేడుకలను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట: మే డే వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్టలో సోమవారం ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలతో కలిసి మేడే పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరటి రాములు, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి మహేందర్, పెంటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి



ఉత్తర్వుల కాపీని చూపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

భువనగిరిటౌన్ : గ్రామ పంచాయతీ కార్మికులు ఒంటిపూట విధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను జిల్లాలో అమలు చేయాలని గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎండల తీవ్రత పెరగుతున్నందున కార్మికులు ఉదయం 6 గంటల నుంచి 11 గంటలకు వరకు మాత్రమే పనులు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పోట్ట యాదమ్మ, కార్మికులు కూరెళ్ల కిష్టయ్య, బాబు, బాలమ్మ, శంకర్, రాము తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై సర్వే



రామన్నపేట : కక్కిరేణిలో దరఖాస్తుదారుల వివరాలు సేకరిస్తున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్

మోత్కూరు: మండలంలోని దాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపికపై సోమవారం మండల స్థాయి అధికారులు విచారణ (సర్వే) నిర్వహించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఎంపిక ప్రకారం వారి అభిప్రాయాల మేరకు విచారణ నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ డి.బాలాజీ తెలిపారు. నిబంధనల ప్రకారం తాము విచారణ జరిపి ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు తెలిపారు.

రామన్నపేట: మండలంలోని కక్కిరేణి, ఇస్కిళ్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై అధికారులు సోమవారం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, కార్యదర్శి చంద్రశేఖర్, పిట్ట వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని ఆత్మకూరు(ఎం), పారుపల్లి, మోదుబావిగూడెం, మోదుగుకుంట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు నిర్వహిస్తున్న సర్వేను సోమవారం మండల ప్రత్యేక అధికారి వి.రాజారామ్ పరిశీలించారు. సర్వేను అక్రమాలక తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఆయన వెంట ఎంపీడీఓ రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి, కార్యదర్శి ఆనంద్ కుమార్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి: మండలంలోని బండసోమారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మండల ప్రత్యేక అధికారి జినుకుల శ్యాంసుందర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామానికి 115 ఇళ్లు మంజూరు 68 మంది నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. చడం జరిగిందన్నారు. ప్రస్తుతం 16 మందికి మొదటి విడుత కింద రూ.లక్ష వారి ఖాతాలో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కమిటి సభ్యులు నానం కృష్ణ తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

- భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి



మోటకొండూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

మోటకొండూర్: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మోటకొండూర్ లోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

రోజుకు రెండు లారీలు కొనుగోలు చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: కొనుగోలు కేంద్రాల్లో రోజుకు రెండు లారీల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం చొల్లేరులోని పీఏసీఎస్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఆయన వెంట పీఏసీఎస్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆలేరురూరల్: మండలంలోని కొల్లూరు గ్రామంలో ధాన్యం కొలుగోలు కేంద్నాన్ని డీసీఓ మురళి సోమవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేశం రైతులు, హమాలీలకు డీసీఓ చేతుల మీదుగా మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ వెంకట్‌రెడ్డి, రైతులు రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

కూరెళ్లలో..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ వి.లావణ్య సోమవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. సిబ్బందికి సూచలను చేశారు ఆమె వెంట ఆర్ఐ వై.మల్లికార్జునరావు, కేంద్రం నిర్వాహకుడు భిక్షం ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తుర్కపల్లి: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ముత్యాలు, నారాయణరెడ్డి, వెంకటేష్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం దిగుమతులు వేగవంతం కావాలి

చౌటుప్పల్ : కేంద్రాల్లో కాంటా అయిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి మిల్లర్లకు సూచించారు. సోమవారం చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ సందర్శించారు. రైతులు, నిర్వాహకులతో మాట్లాడారు. సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను ఆర్డీఓకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ..మిల్లర్లతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈఓ ఎరుకల రమేష్, రైతులు ఉల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని పల్లివాడ ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులకు, హమాలీలకు సోమవారం పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. నీడకోసం ప్రత్యేకంగా షామియానాలు వేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, పున్న రమేష్, ఎండీ జమీరొద్దీన్, ఎండీ రెహాన్, ఎండీ అక్రం, సుధాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



భువనగిరి : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

భువనగిరి: భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి మండలం చందుపట్ల, వీరవెల్లి, ముస్త్యాలపల్లి గ్రామాల్లోలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, పార్టీ మండల కమిటి ఉపాధ్యక్షులు సుక్క స్వామి, ప్రధాన కార్యదర్శి కోట మహేందర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి సురుపంగ చందు, భిక్షపతి, శ్రీనివా సాచారి, మహేష్, వెంకటేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో సోమవారం జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులుగౌడ్, బక్కయ్య, హనుమంతురావు, పాండు, రాజయ్య, భిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మే 3న మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌కు బహిరంగ వేలం

మోత్కూరు: మోత్కూరు మార్కెట్ కమిటీ కార్యాలయం చెంత భువనగిరి ప్రధాన రహదారి వైపు నిర్మించిన 10 కమర్షియల్ దుకాణాలను సంవత్సరం కాలానికి అద్దెకు ఇవ్వడానికి వచ్చేనెల 3 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి కె.ఉమామహేశ్వర్ తెలిపారు. సోమవారం మార్కెట్ డైరెక్టర్లతో కలిసి వేలం షెడ్యూల్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఎస్సీ 2, ఎస్టీ 1, బీసీ 3, జనరల్‌కు 4 చొప్పున అద్దెకు ఇచ్చేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించారని తెలిపారు. మే 1 సాయంత్రంలోపు ఈఎండీ రూ.10 వేల డిమాండ్ డ్రాఫ్ట్ కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ పేరున తీసి దరఖాస్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు ఎండి.సమీర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మే 2న దేవాలయ భూములకు..

మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామ శ్రీబుగ్గ రామలింగేశ్వర, పాడిచేడు శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాలకు చెందిన వ్యవసాయ భూములకు వచ్చేనెల 2న బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు రామలింగేశ్వర స్వామి ఆలయ ఈఓ వేణుగోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26, 2026–27 సంవత్సరానికి గాను ముశిపట్లలో సర్వే నంబర్ 205లోని 13.36 ఎకరాల తరి భూమి, పాడిచేడులో సుమారు 30 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు ఇచ్చుటకు బహిరంగ వేలం పాటలు ఉంటాయని తెలిపారు. ఈ వేలం పాటలు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పహల్గాం మృతులకు నివాళి



మోత్కూరులో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యులు

మోత్కూరు: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం రాత్రి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల భిక్షపతి, మండల అధ్యక్షుడు చేడె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కురుమేటి రాజ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, నాయకులు ముక్కెర్ల సోమయ్య, లక్ష్మణ్, శ్రవణ్‌కుమార్, సురేష్, శ్రీను, శేఖరాచారి, మెంట రాజు, నరేష్, ప్రకాష్, వెంకన్న, ఖాసీమ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చౌటుప్పల్ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయానికి సిమెంటు బెంచీల బహూకరణ

మోత్కూరు: మోత్కూరు పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి సుమారు రూ.6వేల విలువ గలల సిమెంటు బెంచీలను స్థానికులు బందారపు లింగయ్య, పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బందారపు శేఖర్ సోమవారం ఆలయ నిర్వాహకులకు బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య, బయ్యని రాజు, బందెల రవి, బద్దిశెట్టి సతీష్, తొట్ల యాదగిరి, కూరెళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గజం సత్యనారాయణ

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని పుట్టపాక పద్మశాలి సంఘం ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగింది. అధ్యక్షుడిగా గజం సత్యనారాయణ 515 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యవర్గ సభ్యులుగా చిట్టిపోలు నాగరాజు, పగిడిమర్రి భావనారుషి, చెరుపల్లి రామలింగం, గంజి వెంకటేశం, గూడెల్లి బాలరాజు, గజం భద్రయ్య, గోలి సాంబయ్య, సామల రాములు ఎన్నికయ్యారు.

ఎల్ఓసీ అందజేత

సంస్థాన్ నారాయణపురం: అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంస్థాన్ నారాయణపురానికి చెందిన నిమ్మనగోటి శ్రీనుకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం రూ.2.5లక్షల విలువ గల ఎల్ఓసీ ప్రొసీడింగ్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ తదితరులున్నారు.

నేడు ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని లక్కీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభలను నిర్వహించనున్నట్లు ఆ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలీఉల్లా ఖాద్రీ, కల్లూరి ధర్మేంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

బాలల సంరక్షణకు పాటుపడాలి

యాదగిరిగుట్ట రూరల్: బాలల సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ తుటి మహిపాల్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై ఉపాధిహామీ కూలీలలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, వీధిబాలలు, అక్రమ దత్తత, ఆశ్రయం లేని పిల్లలకు ఆశ్రయం కల్పించాలన్నా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సహాయ కార్యదర్శులు కూరేళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు పాల్గొన్నారు.